

ఆర్మూర్ పట్టణంలో నిర్వహించిన ప్రచార సభకు తరలివచ్చిన ప్రజలు

# మళ్లీ ఆశీర్వదించండి..

- కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి
- ఆర్మూర్ పట్టణం, మండలంలో ప్రచారం



అంకాపూర్ గ్రామంలో నమూనా ఈవీఎంతో అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్ టౌన్, నవంబర్28: నియోజకవర్గ ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించి ఆర్మూర్ ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపించాలని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్మూర్ మండలంలోని పిప్రి, అంకాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నమూనా ఈవీఎంను చూపుతూ ఒకటో నంబర్‌లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, అంకాపూర్ సర్పంచ్ కిశోర్‌రెడ్డి, పిప్రి సర్పంచ్ అసపురం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్‌రెడ్డి, ఎంపీటీసీ సురేశ్, వీడీసీ చైర్మన్ భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జీవన్‌రెడ్డికి కుల సంఘాల మద్దతు

ఆర్మూర్ మండలంలోని అంకాపూర్, పిప్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జీవన్‌రెడ్డికి వివిధ కుల సంఘాల సభ్యులు మద్దతు పలికారు. పిప్రి గ్రామంలో మాల సంఘం, రజక సంఘం, గౌడ సంఘం, నాయకపోడ్ సంఘం, పద్మశాలీ సంఘం, గొల్ల, కురుమ సంఘం, మున్నూరు కాపు సంఘం, గురడి కాపు సంఘం సభ్యులు మద్దుత తెలిపారు. అంకాపూర్ గ్రామానికి చెందిన మేరు సంఘం, పద్మశాలీ సంఘం, రజక సంఘం, కుమ్మరి సంఘం, మాదిగ సంఘం, మున్నూరు కాపు సంఘం, మాల సంఘం, వడ్డెర సంఘం, గోసంగి సంఘం, గౌడ సంఘం, మైనార్టీ సంఘం సభ్యులు జీవన్‌రెడ్డికి మద్దతు తెలిపారు. అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను జీవన్‌రెడ్డి కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.

### ఆర్మూర్‌లోని 18,19 వార్డుల్లో ..

ఆర్మూర్ పట్టణంలోని 18,19 వార్డుల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు రెండు సార్లు నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీఎం కేసీఆర్ సహకారంతో నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు. ప్రజలే తన బలం, బలగమని, వారి దీవెనలే తన గెలుపునకు ధీమా అని పేర్కొన్నారు. తన గెలుపు బాధ్యతను స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ భుజాన వేసుకోవాలని కోరారు. మూడోసారి తనను గెలిపించాలని కోరారు.

### పట్టణంలోని 33వ వార్డులో..

పట్టణంలోని 33వ వార్డులో సోమవారం రాత్రి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పండిత్ పవన్, స్వాతీసింగ్ బబ్లూ, పూజ నరేందర్, బాల్‌రెడ్డి, నర్మె నవీన్, సుఖేశ్ వర్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి

# జీవన్‌రెడ్డిని గెలిపించండి

నందిపేట్, నవంబర్ 28 : ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు కోరారు. మంగళవారం మాక్లూర్ మండలంలోని మాదాపూర్, ఆంధ్రనగర్, జోజీపేట్, నందిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి ప్రచారం**

ఆర్మూర్‌టౌన్, నవంబర్28: పట్టణంలోని గోల్‌బంగ్లా, హుస్నాబాద్ కాలనీ, చిన్నాబజార్, పోచమ్మ కమాన్ కాలనీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినితతో కలిసి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆము మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి తర్వాత మాయయ్యేవారు కావాలా? ఎల్లప్పుడూ మీతో ఉండే జీవన్‌రెడ్డి కావాలా? ఆలోచించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అండగా నిలబడి పరిష్కరిస్తామని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే రైతుబంధు రూ.16వేలు, ఆసరా పింఛన్ పెంపు, మహిళలకు రూ.3వేల జీవన భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందుతాయని పేర్కొన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వాతీసింగ్ బబ్లూ, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని 32, 33, 36 తదితర వార్డుల్లో కౌన్సిలర్ రమేశ్, సడక్ వినోద్, బోండ్ల సంతోష్, బోండ్ల ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**మచ్చర్లలో..**

బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ నమూనా ఈవీఎంను చూపుతూ ఒకటో నంబర్‌పై కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జీవన్‌రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని ప్రజలను పేర్కొన్నారు.

**ఒడ్డెట్‌పల్లి గ్రామంలో..**

మాక్లూర్, నవంబర్ 28: మండలంలోని ఒడ్డెట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ రామడోల్ల శ్రీసుధ రాజేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నమూనా ఈవీఎంలతో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనార్దన్, రాజేశ్వర్, చింతల మోహన్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బీఆర్ఎస్ నాయకులు



ఆర్మూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మాక్లూర్ మండలం ఒడ్డెట్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మచ్చర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య